# పుస్తక సమీక్ష

## సఫాయి కార్మికుడి దినచర్య




ప్రముఖ భారతీయ ఆంగ్ల రచయిత ముల్క్‌రాజ్ ఆనంద్ అనగానే గుర్తుకువచ్చే పుస్తకం 'ది అన్‌టచబుల్'. ఇందులో బాఖా అనే సఫాయి కార్మికుడి ఒక్కరోజు జీవితాన్ని చిత్రించారు. కథా కాలం 1930వ దశకం. అది గాంధీజీ దళితుల ఉద్ధరణకు కృషి చేస్తున్న సమయం. ఇక కథా వేదిక ఉత్తర భారతదేశంలోని కాల్పనిక సైనిక శిబిరం బులాషా. సఫాయి కార్మిక కుటుంబానికి చెందిన బాఖా అనే పద్దెనిమిదేండ్ల యువకుడు ఇందులో కథానాయకుడు. అతను ఓ ఉదయం వేళ మరుగుదొడ్లు కడిగే పనితో రోజు ప్రారంభిస్తాడు. అక్కడినుంచి తాగే నీళ్లు, తినే తిండి కోసం బాఖా అతని కుటుంబం ఎన్ని పాట్లు పడాల్సి వస్తుందో చదువుతుంటే గుండె చెమ్మగిల్లుతుంది. అగ్రవర్ణాల ఔద్ధత్యానికి దళితులు ఎన్ని ఇక్కట్లు పడ్డారో బాఖా, అతని తండ్రి లాఖా, చెల్లి సోహిని పాత్రల ద్వారా ముల్క్‌రాజ్ ఆనంద్ కండ్లకుకట్టారు. స్వాతంత్ర్యం రాక ముందు, ఎలాంటి రాజ్యాంగ హక్కులు లేకముందు దళితులు తాగునీటికి, వీధుల్లో నడవడానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో ఈ నవల చదివితే అవగతమవుతుంది. అంతే కాదు భారతీయ సమాజంలో దళితులు ఎదుర్కొన్న మరో సమస్య దేవాలయ ప్రవేశం కూడా ఇందులో చర్చకు వచ్చింది. చివరగా ఓ క్రికెట్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్యోద్యమ నాయకుడు గాంధీజీ ప్రసంగంతో బాఖా స్ఫూర్తి పొందడంతో నవల ముగుస్తుంది. అయితే, ఇది బాఖా ఒక్కరోజు జీవిత చిత్రణే కాదు... వారి కుటుంబాల తరతరాల వేదనకు అక్షర రూపం. తొంభై ఏండ్ల కింద ముల్క్‌రాజ్ ఆనంద్ రాసిన ఈ నవలను చింతపట్ల సుదర్శన్ 'అంటరానివాడు' పేరుతో అనువదించారు. భారతీయ సమాజంలో ఓ ప్రధాన వర్గం అనాదిగా ఎదుర్కొన్న సామాజిక వివక్షను ఈ పుస్తకం పాఠకుల కండ్ల ముందు నిలుపుతుంది. సాటి మనిషిని మనిషిలా చూడాలని సందేశం ఇస్తుంది.

### అంటరానివాడు

**మూలం:** ముల్క్‌రాజ్ ఆనంద్
**అనువాదం:** చింతపట్ల సుదర్శన్
**పేజీలు:** 134; **ధర:** రూ. 150
**ప్రచురణ:** పాలపిట్ట బుక్స్
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 98487 87284

## బుక్ షెల్ఫ్

### ఆర్.కె.నారాయణ్ నవలలు

**అనువాదం:**
చింతపట్ల సుదర్శన్
**పేజీలు:** 237;
**ధర:** రూ. 250
**ప్రచురణ:** పాలపిట్ట బుక్స్
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 98487 87284




### నమ్మలేని నిజాలు




**రచన:** రేడియమ్
**పేజీలు:** 146;
**ధర:** రూ. 250
**ప్రతులకు:**
92915 27757

### తెలంగాణ ఉద్యమం 1




**రచన:** ఎమ్బీయస్ ప్రసాద్
**పేజీలు:** 248;
**ధర:** రూ. 150
**ప్రతులకు:**
నవోదయ బుక్ హౌస్
**ఫోన్:** 90004 13413

# ఘనం.. పీవీ వనం



## సువాసనల గ్రాసం!

వృక్షశాస్త్రంలో నిమ్మగడ్డిని 'సింబోపోగాన్ సిట్రేటస్' అని పిలుస్తారు. ఈ గడ్డి మూడు నుంచి నాలుగు అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. నిమ్మగడ్డిని నులిపితే సువాసన వస్తుంది. దీనినుంచి సుగంధ తైలాన్ని తీస్తారు. వంటకాలు, అత్తరు, సౌందర్య సాధనాలు, ఔషధాల తయారీలో నిమ్మగడ్డిని ఉపయోగిస్తారు. ఈ గడ్డితో లెమన్ టీ తయారుచేస్తారు. లెమన్ టీ తాగితే శరీరంలో మలినాలు తొలగిపోతాయి. నిమ్మ ఆకుల్లో 'సిట్రాల్' ఉంటుంది. దీన్ని విటమిన్ ఎ తయారీకి ఉపయోగిస్తారు. గ్రీకులు, రోమన్ల కాలం నుంచే లెమన్ గ్రాస్‌ను చికిత్సలో ఉపయోగించినట్టు చరిత్ర చెబుతున్నది. లెమన్ ఆయిల్ నీళ్లలో కలిపి ఇంటిని తుడవడం వల్ల క్రిమికీటకాలు నశిస్తాయి. అంతేకాదు ఇల్లంతా సువాసన వస్తుంది. ఈ సువాసన శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.

నీటి ప్రవాహం వల్ల కోత పడకుండాగట్టుని కాపాడుకునేందుకు ఈ గడ్డిని పెంచుతారు. నిమ్మగడ్డి సంవత్సరం పొడవునా పచ్చగా ఉంటుంది. ఈ గడ్డిని పశువులు మేయవు. ఇది సులభంగా పెరుగుతుంది. పెంపకానికి శ్రమ అవసరం లేదు. కాబట్టి దీనిని వాణిజ్య పంటగా సాగుచేయడం చాలా సులువు. వరిగడ్డి దుబ్బులాగా పెరిగే నిమ్మగడ్డిని కోసిన కొద్దీ మళ్లీ పెరుగుతుంది. కోసిన నిమ్మగడ్డిని ఆవిరిపై ఉంచి తైలం తయారుచేయడం సులభమైన పని. దాదాపు ఒక టన్ను గడ్డి నుంచి 10 లీటర్ల లెమన్ ఆయిల్ తయారవుతుంది. బీడునేలలు, మెట్టనేలల్లో పెరిగే ఈ నిమ్మగడ్డిని కేశవరావు అనే రైతు ఏకంగా ఆరు ఎకరాలలో సాగు చేస్తున్నారు. డిస్టలేషన్ యూనిట్ కూడా ఏర్పాటు చేసుకుని లాభాలు ఆర్జిస్తున్నారు.

■ **ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం

ఈఫిల్ టవర్ చాలా ఎత్తయినది. పారిస్‌లో ఎక్కడినుంచైనా అది క్లియర్‌గా కనిపిస్తుంది. ఆ టవర్ కనిపించని చోటు ఏదైనా ఉందంటే అది ఆ ఈఫిల్ టవర్ లోపలి ప్రాంతమే. ఇదే రిడిల్‌ను రామస్వామి చెప్పబోయాడు. వెంటనే పసిగట్టిన రుద్ర.. రెండో క్లూ చీటీ.. అంబేద్కర్ స్టాట్యూ లోపలే ఉందని కనిపెట్టి అక్కడికి వెళ్లాడు. ఇక, కిడ్నాపర్ 'ఈ ప్రకృతిలో ఎన్ని రుతువులు మారినా.. అస్సలు పాడవ్వని తినే పదార్థాన్ని అమాంతం మింగేస్తా..' అంటూ క్లూ ఇచ్చాడు. ఈ ప్రకృతిలో ఎన్నేండ్లయినా పాడవ్వని ఏకైక తినే పదార్థం తేనె. దాన్ని ఇంగ్లీష్‌లో హనీ అంటారు. అంటే కిడ్నాపర్ తొలి టార్గెట్ హనీ. దీన్ని అర్థం చేసుకొన్న రుద్ర.. 11 గంటలు కాకముందే ఫోయిల్ బెలూన్స్ లెటర్స్‌తో హనీ పేరును ఎగురవేశాడు. గడువు కంటే ముందే సరైన సమాధానం చెప్పడంతో కిడ్నాపర్ హనీని వదిలిపెట్టాడు. కాగా, మిగిలిన ముగ్గురు అమ్మాయిలు, కిడ్నాపర్‌ను పట్టుకునే పనిలో మునిగిపోయాడు రుద్ర.